తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
12 జనవరి 2025
పేజీలు : 08





## ముత్యాల ముగ్గులు
### మురిపించిన

- సంక్రాంతి ముగ్గులు సంస్కృతికి ప్రతిబింబాలు
- చిలుకూరి బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్రావు బారు

**మొయినాబాద్, (జనంసాక్షి):**
సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు ఆదర్శం అని చిలుకూరి బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్రావు బారు అన్నారు. మండల పరిధిలోని అజీజ్ నగర్ సమీపంలో గల చిలుకూరి బాలాజీ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. నిత్యం పుస్తకాలతో పోటీపడే విద్యార్థులు శుక్రవారం ముగ్గుల పోటీలతో పోటీపడ్డారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆవు ఆకారం, తిరుపతి దేవస్తానం ఆకారం, వివిధ ఆకారాలతో ముగ్గులు వేసి ఆనంద పడ్డారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల ముగ్గులను పరిశీలించి బహుమతులు అందజే శారు. ఆయన మాట్లాడుతూ కుటుంబం సంక్రాంతి సంబరాల్లో మూడు రోజుల పాటు వివిధ రకాల ముగ్గులతో పాటు పిండి వంటలు ఆరగించడం తెలుగింటి పండుగ అని అన్నారు. సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింబించడంతో పాటు ముగ్గులు అమితంగా ఆకట్టుకున్నా యని తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టత తెలిపే విదంగా ముగ్గులు వేయడం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రమేష్‌బాబు పుల్లా, నర్సింహ్మారెడ్డి, మధుసుధన్రెడ్డి, అధ్యాపకులు సృజన, అశ్విని, ఇందిర, ప్రవీణ్, రామారావు పాల్గొన్నారు.

### భారాస ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో
## బహుమతులు అందజేత

**భారాస రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

**రాజేంద్రనగర్, జనవరి 11(జనం సాక్షి) :**
భారాస మణికొండ మహిళా అధ్యక్షురాలు పి. రూపారెడ్డి ఆద్వర్యంలో సుమనళినీ, అంశుల సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.కే.పీ.ఆర్ కాలనీ రోడ్డు నంబర్ 7లో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలో భారాస రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొని విజేతులను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేత రిటైర్డ్ ప్రొఫెసర్ సుధా మాధవి పాల్గొని మొదటి బహుమతి రమ్యా కి రూ.5 వేలు, రెండవ బహుమతి కి రూ.3 వేలు, మూడవ బహుమతి సంధ్యాకి రూ. 2 వేలు కంసోలేషన్ ప్రైజెస్ విజయ, వనజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ధనరాజ్, అందే లక్ష్మణరావు, ఉపేంద్ర నాథ్ రెడ్డి, గుట్ట మీద నరేందర్, అరీఫ్, ఏర్పుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## చైనా మాంజాలు వాడొద్దు



- ఇతరులకు హానిలేకుండా పండగను సామరస్యంగా జరుపుకోవాలి
- ప్రజలకు కీలక సూచనలు చేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్, 11 జనవరి(జనంసాక్షి):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి శనివారం తార్నాకలోని వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ చైనా మాంజాల వాడకం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, ప్రాణాపాయం నివారించడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పక్షులకు హాని జరగకుండా, పండుగను సురక్షితంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండగకు తమ స్వగ్రామాలకు వెళ్తున్న ప్రజలందరికీ, వారు ముందుగా తమ సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారాన్ని ఇచ్చి, ప్రయాణాన్ని క్షేమంగా పూర్తి చేసుకొని తిరిగి క్షేమంగా రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



### దేవర యాంజాల్ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం
## నూతన చైర్మన్‌గా పెండం లక్ష్మీనారాయణ

**శామీర్ పేట్ (జనంసాక్షి) :**
దేవర యంజాల్ శ్రీ సీత రామ దేవస్థానం నూతన చైర్మన్‌గా పెండం లక్ష్మి నారాయణను ప్రభుత్వం నియమించింది. చైర్మన్ ధర్మకర్తలుగా చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, నానిగల్ల హరి గోపాల్, వలందాస్ మురళి గౌడ్, గుడిసేని హరికృష్ణ,భీమిడి నీలం సంజీవరెడ్డి(కొండల్ రెడ్డి), తూంకుంట జగదీష్ గౌడ్‌లను ప్రభుత్వం నియమించింది. పదవులు రావడానికి సహకరించిన నాయకులు వజ్రేష్ యాదవ్,



సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్,జైపాల్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు.



## హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా ?

- ప్రజా పాలన అంటే ప్రశ్నించే వారిపై దాడులు చేయడమా ?
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిశోర్ గౌడ్

మెయిన్‌లో



## వినియోగదారులకు సత్వర సేవలందించాలి

- తట్టిఖానా సెక్షన్ పరిశీలన
- ట్యాంకర్ డెలివరీల్లో ఆలస్యం వద్దు
- అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం

మెయిన్‌లో

# అర్హులందరికీ 'సంక్షేమం'

## ఎలాంటి తారతమ్యాల్లేకుండా అమలు
## పేదవాళ్లకు పక్కా న్యాయం జరగాలి
## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్క పేద వారికి లబ్ధిచేకూరే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలోరైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అవగాహన సదస్సుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులు పార్లమెంటు సభ్యుల సూచనలను అభిప్రాయాలను అధికారులు పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేసే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఎంపిక చేయుటలో ప్రణాళిక బద్ధకంగా అమలు చేయాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లోభూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. శాసన సభ్యులు సూచించిన విధంగా అర్బన్ ప్రాంతంలో గాని రూరల్ ప్రాంతంలో గాని ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే రెండో విడతలో రాజీవ్ స్వగృహ మాదిరిగా 10 అంతస్తుల భవన సముదాయం నిర్మించి ఇల్లులేని వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ఎంపికలు 2014 జిఓ ప్రకారం అర్హత గల వారికి వచ్చే విధంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అన్నారు. వ్యవసాయ యోగ్యంకానీ భూములను నిర్ధారించి, రాళ్లు రప్పలు ఉన్న భూములను గుర్తించి, వ్యవసాయం సాగు చేయబడే భూములకు మాత్రమే రైతు భరోసా అందే విధంగా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూఈ నాలుగు పథకాలకు సంబంధించి ఈ నెల 11 నుండి 13 వరకు షెడ్యూలు తయారు చేయడం జరిగిందని, 16 నుండి 20 వరకు ఆయా శాఖల బృందాలు లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుండి 24 వరకు ఆయా గ్రామసభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ఉంచడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం భూములను గుర్తించాలని, కొత్త రేషన్ కార్డులు ఎంపికలు బృందాలుగా వెళ్లి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భూమి లేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిలో 2023-24 సంవత్సరంలో జాబ్ కార్డులు కలిగిన వారిని ఎంపిక చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు శాసన సభ్యులు కొంత మంది రైతులకు రుణమాఫీ రాలేదని, సన్నబియ్యం బోనస్ 500 రూపాయలు కొన్ని ప్రాంతాలలో బ్యాంకుల నుండి రైతులకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలో జమ కాలేదని తెలుపగా దానిపై స్పందించిన మంత్రి వెంటనే లీడ్ బ్యాంక్ అధికారికి వివరాలు ఇచ్చి ఆ రైతుల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, అరికె పూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, ఫ్లాగ్ షిప్ ప్రాజెక్ట్స్ కమీషనర్ కె.శశంక,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మూడు జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**మొయినాబాద్ జనవరి 11 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గంగ తిప్పతో ప్రారంభమైన సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అన్న వితరణ దాత, చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి, ప్రియ శిష్యుడు పవన్ కుమార్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగిరి మల్లేష్, ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్, ఆలయ కమిటీ కార్యదర్శి గుణాల గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూస్, మండల కురుమ సంఘం అధ్యక్షుడు దర్గా నరేందర్, గౌర నరసింహ, వెంకటరెడ్డి, దర్గా ప్రభు, ఇసంపల్లి కృష్ణ, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, సంగేరి పోచయ్య గారి మల్లేష్, సిద్ధాంతి అభిలాష్ గౌడ్, రాజేందర్, గుణాల మాధవరెడ్డి, సిద్ధాంతి సురేష్ గౌడ్ ఒగ్గు పూజారి బీర్ల గణేష్ వారి బృందం పాల్గొన్నారు.

## అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**రాజేంద్రనగర్, జనవరి11(జనం సాక్షి) :** అత్తాపూర్ గ్రామం శ్రీ సూర్య భగవాన్ దేవాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు వివిధ సంస్కృతి సాంప్రదాయ ముగ్గులు వేసి పోటీపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కస్తూరి నరేందర్ పాల్గొని ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి సాహితి కి రూ. 10వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పాశం మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మంగళరం గోవర్ధన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బోయ రమేష్, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ గౌడ్ , లలిత , రమాదేవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పులతో "దండోరా" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కొడంగల్ ,జనవరి 11(జనం సాక్షి):** రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలనే డిమాండ్తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగబోయే వేల గొంతులు లక్ష డప్పులతో దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటర్ కమిటీ మెంబర్ కే.దస్తప్ప కోరారు.

## అన్ని గ్రామాల్లో ఎమార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేయాలి

### చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్



**చౌడపూర్, జనవరి 11 (జనంసాక్షి) :** అన్ని గ్రామాల్లో ఎమార్పీఎస్ కమిటీలు ఏర్పాటు చేయాలని చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ కోరారు. చౌడపూర్ మండల కేంద్రంలో పూర్షంపల్లి గ్రామానికి మాజీ సర్పంచ్ వెంకటన్నతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా త్వరలోనే మండల కమిటీ ఏర్పాటు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీలు వేయాలని సూచించారు. హైదరాబాదులో ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో పెద్దఎత్తున చౌడాపూర్ మండలం నుంచి బయలుదేరాలని కోరారు. అన్ని గ్రామాల్లో ఉన్న సభ్యులు, కమిటీలను ఏకతాటిపైకి తెచ్చి హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేద్దామని అన్నారు.



## చౌడాపూర్‌లో క్రికెట్ టోర్నీ ప్రారంభం

**చౌడాపూర్, జనవరి 11 (జనంసాక్షి) :** చౌడాపూర్ మండల కేంద్రంలో యువజన సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతల సహకారంతో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను చౌడాపూర్‌లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడల పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులను అభినందించారు. మండల పెద్దలు మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి సరైన న్యాయం చేయాలి

◆ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు



**శంషాబాద్, జనవరి 11 (జనంసాక్షి) :** శంషాబాద్ సిద్ధాంతి రైల్వే గేటు నుండి విమానాశ్రయం వరకు రోడ్డు విస్తరణలో నిరుపేదల ఇండ్లు పూర్తిగా నేలమట్టం అవుతున్నాయి.వారికి న్యాయం చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని తన నివాసంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు విస్తరణలో పిల్లను కోల్పోతున్న వారికి సరైన న్యాయం చేయాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు, రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ,జిల్లా సభ్య సమితి సభ్యులు ఆనంద గౌడ్, జైపాల్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయించిన సేవించిన చర్యలు తప్పవు

◆ ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్



**తాండూరు, జనవరి 11(జనంసాక్షి):** ప్రభుత్వ నిషేధిత గంజాయి విక్రయించిన సేవించిన కట్టిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్ పేర్కొన్నారు.విశ్వసనీయ సమాచారము ప్రకారం విజయభాస్కర్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డి ఎఈఎస్ అద్వర్యంలో ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ మరియు రవికుమార్ నిజాముద్దీన్ ఎస్ ఐలు తాండూర్ రైల్వేస్టేషన్ పార్కింగ్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఎక్సైజ్ సిఐ బాలగంగాధర్ మాట్లాడుతూ పార్కింగ్ పరిసర ప్రాంతాల్లో సోదలు నిర్వహిస్తుండగా అక్కడ ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని తెలిపారు. వారిని విచారించగా జేబులో తెల్లటి కవర్లో సుమారు 100 గ్రాముల గంజాయి లభించిందన్నారు.యుగేందర్, కార్తీక్,. సమీర్ లుగా తెలిపారు. వారిని గంజాయిని విక్రయించుట మరియు సేవించుట నేరమని వివరించారు. అనంతరం అదుపులోకి తీసుకోనీ మరియు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయిని సేవించే వ్యక్తులకు మరియువారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది .ఈ గంజాయి సేవించుటలో ఉన్న ప్రమాదాలను వివరించారు. ఈ సోదాలలో భీమయ్య, రవి కిషోర్ ,రమేష్ ,సతీష్ ఉన్నారు.

# బిజేపి నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు

◆ తెలిపిన యువ నాయకులు రాహుల్ రెడ్డి



**కీసర , జనవరి 11(జనంసాక్షి):** భారతీయ జనత పార్టీ నాగారం మున్సిపాలిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కొండబోయిన నాగరాజు యాదవ్‌ను తన కార్యాలయంలో శనివారం రోజున కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాగారం భాజపా యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులను మున్సిపాలిటీ అధ్యక్షులుగా నియమించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా యువ నాయకులు నరేందర్ రెడ్డి, వామన్ రావ్,సాయికిరణ్,సాయికుమార్,అప్పిరెడ్డి,గణేష్,నరేందర్ నాయక్,సుమన్,ఉపేందర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**బొంరాస్ పేట, జనవరి 11 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని బొంరాస్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దాసరి చంద్రప్ప అన్నారు. శనివారం మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన బంటు కిష్టప్పకు మంజూరైన రూ.65,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండప్ప, నాయకులు వెంకటరెడ్డి ,శ్రీశైలం, నందు, శేఖరయ్య ప్రసాద్ గౌడ్, చిన్న నరసింహులు, వెంకటేష్, పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్నా త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం కల్పించాలి

◆ జోహార్ స్వతంత్ర సమర వీరా జోహార్ వడ్డే ఓబన్నా

◆ ఓబన్నా జయంతిని ప్రభుత్వంఅధికారికంగా నిర్వహించాలి

◆ జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

**తాండూరు, జనవరి 11(జనంసాక్షి):**వడ్డే ఓబన్నా త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం కల్పించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి పేర్కొన్నారు. వడ్డే ఓబన్నా జనవరి 11న జన్మించారని ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వ్యక్తి, ఓబన్న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో పాలేగాళ్ళకు ఇచ్చే భత్యం విషయంలో ఘర్షణలు పోరాటంగా మారిన ఆ సందర్భంలో జరిగిన పోరాటాలలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైనది నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడుగా ఓబన్న పోషించిన విరోచిత పాత్రను చరిత్ర ఇప్పటికీ మరవదని కందుకూరి రాజ్ కుమార్ అన్నారు.బోయలు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్ధవంతంగా నడిపించి దట్టమైన నల్లమల్ల అడవుల్లో సైతం కుంఫని సైన్యాన్ని ఊచకోత కోసి, ఉరుకలు పెట్టించడంలో ప్రముఖ పాత్ర పోషించిన చరిత్ర అయనదని అన్నారు. ఈరోజు వడ్డేర జాతీ మాత్రమే కాదు





సభ్య సమాజం మొత్తం వడ్డే ఓబన్న జయంతిని జరుపుకోవాలని గుర్తు చేశారు. జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం కూడా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని వడ్డెర సమాజానికి చరిత్రను తెలియజెప్పే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

◆ చుక్కాపూర్‌లో సిపిఎల్ ప్రీమియర్ 3 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి







**తలకొండపల్లి జనవరి11(జనంసాక్షి):**గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా శనివారం సిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై దాతలు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ పార్ట్నర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి,గౌరీ జువెలర్స్ ఎండి ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకం.వెంకట్ నర్సు,మాకం నరసింహ్మ,లతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం దాతల సహకారంతో సమకూర్చిన టీ షర్టు,బ్యాట్లు,బాల్స్ తదితర మెటీరియల్ క్రీడాకారులకు ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో సుమారు 1.50 వేల రూపాయలతో చిన్నపిల్లల వ్యాయామం కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ ఎమ్మెల్యే చేతల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల గదులను స్థానిక ప్రధానోపాధ్యాయుడు రామనాథంతో కలిసి పరిశీలించారు.నూతన స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించే విధంగా చూస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం స్నేహభావం పెరుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజంగా తీసుకొని పాజిటివ్‌గా ఆడాలని అన్నారు.క్రీడలతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్రీడల్లో పాల్గొనే యువకులు ముఖ్యంగా పట్టుదలే పెట్టుబడిగా పెట్టి పోరాట పటిమను ప్రదర్శిస్తే తప్ప విజయం సాధించలేమని గుర్తు చేశారు.అందులో క్రికెట్ చాలా శ్రమతో కూడుకున్నదని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణతో పాటు ఐకమత్యం కూడా తోడవుతుందని సూచించారు.క్రీడాకారుల కోసం గ్రామస్తులు కోరిక మేరకు ప్రభుత్వ భూములు ఉంటే గుర్తించి క్రీడా ప్రాంగణంగా కేటాయించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే కసిరెడ్డి క్రీడాకారులకు,గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూర్ ప్రభాకర్ రెడ్డి,డిసిసి మోహన్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ,మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏర్వ రాజలింగం,నాయకులు ఏమిరెడ్డి రంగారెడ్డి,మధుసూదన్ రెడ్డి,పెంటా రెడ్డి,పాండు రెడ్డి,రవీందర్ యాదవ్, చెన్నకేశవులు,శంకర్ నాయక్,కాలూరు నరసింహ,కాగుల కుమార్ యాదవ్,గ్రామ పెద్దలు చంద్రకుమార్,వెంకటేశ్వర శర్మ,స్థల దాతలు మాకం వీరేశలింగం,జక్కు శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ ఆర్గనైజర్ కాగుల శేఖర్,ఎండి తాహిర్,కొప్పు మల్లేష్,గౌసుల లక్ష్మణ్,ఎండి శంషుద్దీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపోటములు సహజం

◆ క్రీడలకు నా సంపూర్ణ సహకారం అందిస్తా ◆ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూరు జనవరి 11(జనంసాక్షి)క్రీడలలో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని గౌతమి మోడల్ స్కూల్ లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 2025 టోర్నమెంట్ చివరి రోజు (ఫైనల్స్) ను స్వయంగా ఎమ్మెల్యే వీక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కప్ 2025 టోర్నమెంట్ విజేతలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రైవేట్ 50 పాఠశాల నుంచి 191 టీంలలో 2,100 మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటమి అనేది సహజమని ఓటమి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని గ్రహించాలన్నారు.ఎవరు గెలిచినా, ఓడినా స్నేహపూరితమైన ఆటలు ఆడాలని, మీరు ప్రతి ఆట తర్వాత మిమ్మల్ని మీరు మెరుగు పరుచుకోవడం ఎలాగో నేర్చుకుంటే మంచిదని అభి్రపాయపడ్డారు.యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి అలవాట్లు మెరుగుపరుచుకొని తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతున్నా.టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకరించి, విజయవంతం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులకు, గౌతమి మోడల్ స్కూల్ యాజమాన్యానికి, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీఎంఆర్ ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు, మనోహరన్న అభిమానులు ఉన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి):రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం 2025 నూతన క్యాలెండర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో దుద్దిల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మా వంతు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని త్వరలో బ్రాహ్మణ సంక్షేమనికి మరిన్ని నిధులు సమకూరుస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యాలెండర్‌లో తిధి, వార, నక్షత్రాలతో పాటు సామాన్యులకు నిత్యకృత్యాలైన అనేక విషయాలను క్యాలెండర్‌లో పొందుపరచడం అందరికి ఎంతగానో ఉపయోగమౌతుందని అన్నారు. బ్రాహ్మణులకు అన్ని విధాల తన సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్బంగా మంత్రిని వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు హర్కల వేణుగోపాల్ రావు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంగు రాఘవరావు,ఉపాధ్యక్షులు సంబరాజు రవి శర్మ, ప్రధాన కార్యదర్శి సృజన్ కుమార్, కోశాధికారి మోహన్ రావు, నవీన్, వెంకటసుబ్రహ్మణ్యం, ఏలేటి పవన్ కుమార్ శర్మ,గౌరారం అనిల్ కుమార్ సంబరాజు కిషన్ రావు, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సిద్ధార్థ స్కూల్‌లో డిజిటల్ ఫెస్ట్






**బోడుప్పల్,(జనంసాక్షి):**బోడుప్పల్లోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చేందుకు స్కూల్ యాజమాన్యం సైబర్ స్క్వేర్ సౌజన్యంతో ఒప్పందం కుదుర్చుకుంది. అందులోభాగంగా శనివారం స్కూల్ విద్యార్థులకు డిజిటల్ ఫెస్ట్ మొదటి ఎడిషన్ ను ది టెక్నోటోపియా పేరుతో ఆవిష్కరించింది. శరవేగంతో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు అనుగుణంగా స్కూల్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. డిజిటల్ ఫెస్ట్ మొదటి దశలో భాగంగా వి ద్యార్థులకు ఎ1 కోడింగ్ రోబోటిక్స్, వెబ్సైట్ అభివృద్ధి. టెక్జాక్. ఐఓటి షోకేసెస్ అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ డిజిటల్ ఫెస్ట్ సాంకేతిక పురోగతి ప్రాముఖ్యత వివరిస్తుందని. వచ్చేతరం ఆవిష్కర్తలను ప్రేరేపించడం లక్ష్యంగా పని చేస్తుందని నిర్వాహకులు వెల్లడించారు. సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం సృజనాత్మక ఆలోచన. సాంకేతిక సహకారం కోసం ఇలాంటి ఫెస్ట నిర్వహణలో ముందంజలో ఉందన్నారు. విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా నిబద్ధతతో స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుమన్తో పాటు సైబర్ స్క్వేర్ ప్రతినిధులు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటిలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం




**హయత్ నగర్, జనవరి 11 (జనంసాక్షి):**మనసురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కాలుష్యం పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలను, పండుగలను అణిచివేసే ప్రయత్నం చేశారని, అటువంటి వాటిని పట్టించుకోవద్దని వారు తెలిపారు. మహిళలను ఉత్సాహ పరిచే ముగ్గుల పోటీలు నిర్వహించిన వాసవి క్లబ్, కాలనీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.

## మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు

◆ కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి జనవరి11(జనంసాక్షి):** స్వాతంత్ర్య సమర యోధుడు భారత రెండవ ప్రధానమంత్రి,జై జవాన్ జై కిసాన్ నినాదంతో జాతిని నడిపించిన భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతిని పురస్కరించుకుని తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి పదవి కాలం చాలా తక్కువ కానీ అదే సమయంలో ఆయన తన సరళమైన స్వభావం, దృఢ సంకల్ప శక్తీ ప్రభావాలను దేశ ప్రజలకు చాటిచూపారు.క్లిష్ట సమయంలో దేశంలో అధికారాన్ని చేపట్టిన ఆయన పలు సవాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగారన్నారు.జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ప్రజలను ఉత్తేజపరిచిన గొప్ప కర్మయోగి లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ నాయకులు మోహన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా,అజీమ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓంకారం గుప్తా,డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన డిగ్రీ కృష్ణ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్,నాయకులు శ్రీను,గోపల్లి రమేష్,సురేష్,నరసింహ, రామచంద్రయ్య,యాదయ్య,చెన్నయ్య,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజాను ఉపయోగిస్తే కఠినమైన చర్యలు

◆ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఆంజనేయులు




తాండూరు జనవరి 11(జనంసాక్షి)చైనా మంజాను ఉపయోగిస్తే కఠినమైన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఆంజనేయులు పేర్కొన్నారు.జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు శనివారం తాండూరు పట్టణంలోని గాలిపటాలు విక్రయించే దుకాణాలపైపై దాడి నిర్వహించారు. దుకాణం యజమాని సచిన్ నుండి సుమారు రూ.6,400 రూపాయల విలువ గల 32 ప్యాకెట్ల, ప్రభత్వ నిషేధిత చైనా మంజాను స్వాధీనం చేసుకున్నారు. తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత చైన మంజా లను వాడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు హెచ్చరించారు.

## వ్యాస రచన పోటీలో నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థికి మొదటి బహుమతి



**కొడంగల్ ,జనవరి 11(జనంసాక్షి):**ఏబీవీపీ కొడంగల్ శాఖ నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులకు స్వామి వివేకానంద గురించి వ్యాసరచన పోటీలు కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు.అందులో 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రథమ బహుమతి నవీన ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థి సాయిశ్రీ మొదటి బహుమతి అందుకున్నారు.విద్యార్థికి ఏబీవీపీ శాఖ సభ్యులు. సాయిశ్రీ కి మొదటి బహుమతి మెడల్‌తో పాటు మెమోంట్ అందజేశారు. అలాగే స్కూల్ ఫౌండర్ డి. వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి. నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ జ్యోతి ,అరుణ,ఫాతిమా, ప్రభాకర్,అత్తిక్, విద్యార్థి సాయిశ్రీని అభినందించారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులతో దండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కొడంగల్ ,(జనంసాక్షి): రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పులతో దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ ,ఎస్టీ జిల్లా మానిటర్ కమిటీ మెంబర్ కే. దస్తప్ప కోరారు.

## సెరినిటి పాఠశాలలో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు



**కీసర , జనవరి 11(జనంసాక్షి):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెరినీటి పాఠశాలలో శనివారం నాడు సంక్రాంతి సంబరాలు, స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి బింబిస్తాయని తెలిపారు. విద్యార్థులలో పండుగల పట్ల అవగాహన కల్పించాలని ప్రతి పండుగను పాఠశాల నందు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డూడూ బసవన్న , హరిదాసుల, స్వామి వివేకానంద లా వేషదారణలతో అందరిని అలరించాయి. పాఠశాలలో విద్యార్థులు గాలిపటాలు ఎగరేస్తు సందడి సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలఒగ్గు వీరులకు ఘనంగా సన్మానం





**తాండూరు, జనవరి 11(జనంసాక్షి):** న్యూఢిల్లీ భారత మండపం వేదికగా భారత ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ మరియు సంగీత నాటక అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వీర్ బాల దివస్ 2024 బాల మహోత్సవంలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని, అత్యద్భుత ఒగ్గు డోలు ప్రదర్శన చేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు పొందారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి వేదికగా తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలఒగ్గు వీరులకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేశం కురుమ, రాష్ట్ర ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య చేతుల మీదుగా సన్మానించారు.ఈ ఢిల్లీ వేల్లిన బృందంలో మల్లికార్జున ఒగ్గుకళా సేవా సమితి,నాందార్ పూర్ బృందం నుండి .కురువ మనోజ్, దిండ్ల అరవింద్, సంగెం గ్రామం, తాండూర్ మండలం వికారాబాద్ జిల్లా కళాకారులు ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# మందిపాల్‌లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



**చౌడపూర్, జనవరి11 (జనంసాక్షి):** చౌడాపూర్ మండలం మందీపాల్ గ్రామంలో వడ్డే ఓబన్న జయంతిని మండల వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడారు. వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారని, సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని తెలిపారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు, కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటానికి చేరాయని అన్నారు. ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్ర మరువలేనిదన్నారు. చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరమన్నారు. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో వడ్డే ఓబన్న ముఖ్య పాత్ర పోషించారని వివరించారు. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని, అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో కీలకంగా వడ్డే ఓబన్న ఉన్నారన్నారు. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ పెద్దలు కోకటం శివ శంకర్, వడ్డే బాల్‌రాజ్, బుచ్చయ్య, కాజా, కృష్ణయ్య, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మర్పల్లి జనవరి 10 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పి ఆర్ టి యు టి ఎస్ 2025 స్టిక్కర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య, ఎంఈఓ అంజయ్య, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నీలకంఠం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లాలయ్య, స్టేట్ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, మండల అసోసియేట్ అధ్యక్షులు అనంతయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప లు శుక్ర వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మండల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. టి ఆర్ టి యు టీఎస్ సంఘం చరిత్రను సంఘం సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చూపే సంఘం అని సమస్యల సాధనకై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సంధానకర్తగా ఉండి సమస్యలను సాధనకై పరిష్కార మార్గం చూపిస్తుందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిహెచ్. వెంకటయ్య, కోశాధికారి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంద్ రెడ్డి, కార్యదర్శులు అలీముద్దీన్ సంగమేశ్వర్, ఉమారాణి, రాజేశ్వర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కతల శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలోని శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి

### ఆలయ కమిటీ ఈవో నరేందర్

**మోమిన్‌పేట, జనవరి11 (జనంసాక్షి) :** శనివారం శని త్రయోదశి శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమం శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో వెలసిన శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శ్రీ శనీశ్వర స్వామికి మనిషికి పట్టిన శని దోష నివారణ పూజలు జరుపుకోవాలని ఆలయ కమిటీ ఈవో నరేందర్ తెలిపారు. ఇంత పవిత్రమైన రోజు వైకుంఠ ఏకాదశి తర్వాత వచ్చిన శని త్రయోదశి శ్రీ శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె నల్లని గుడ్డతో తైలాభిషేకం వేయిస్తే మనిషికి పట్టిన శని పోతుందని పురోహితులు చెబుతున్నారు. భక్తుల సౌకర్యార్థం నగరానికి చెందిన లక్ష్మణ్ సింగ్ శనీశ్వరుని భక్తుడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు త్రయోదశి నాడు శనీశ్వరుని దర్శించుకొని తమ కోరికలు నెరవేర్చుకోవాలని ఆయన భక్తులకు సూచించారు.









# మునిపంపుల గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 11 (జనంసాక్షి) :** మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్రులు కాయ కుటుంబ సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని మత్స్యశాఖ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను మునిపంపుల గ్రామ గంగపుత్రులు సన్మానించారు. వారు గంగపుత్రుల సంక్షేమానికి ఫిషరీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.కార్యక్రమంలో కాయ ఆంజనేయులు, కాయ వెంకటేష్, కాయ ఉపేందర్, కాయ కరుణాకర్, కాయ రాము, కాయ సాయిబాబా, కాయ గణేష్, కాయ మధుబాబు, సాయినాథ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ గంగపుత్రుల ఐక్యతను ప్రతిబింబిస్తూ ఎంతో ఆనందోత్సాహాల నడుమ ముగిసింది.



# ఎలాంటి తారతమ్యాల్లేకుండా అమలు పేదవాళ్లకు పక్కా న్యాయం జరగాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 11 (జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్క పేద వారికి లబ్ధిచేకూరే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలోరైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అవగాహన సదస్సుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులు పార్లమెంటు సభ్యుల సూచనలను అభిప్రాయాలను అధికారులు పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేసే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఎంపిక చేయుటలో ప్రణాళిక బద్ధకంగా అమలు చేయాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లోభూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. శాసన సభ్యులు సూచించిన విధంగా అర్బన్ ప్రాంతంలో గాని రూరల్ ప్రాంతంలో గాని ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే రెండో విడతలో రాజీవ్ స్వగృహ మాదిరిగా 10 అంతస్తుల భవన సముదాయం నిర్మించి ఇల్లులేని వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ఎంపికలు 2014 జిఓ ప్రకారం అర్హత గల వారికి వచ్చే విధంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని అన్నారు. వ్యవసాయ యోగ్యంకానీ భూములను నిర్ధారించి, రాళ్లు రప్పలు ఉన్న భూములను గుర్తించి, వ్యవసాయం సాగు చేయబడే భూములకు మాత్రమే రైతు భరోసా అందే విధంగా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు.